రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

● రోడ్డు రవాణా జిల్లా అధికారి సాయికృష్ణ

యాదగిరిగుట్టలో ర్యాలీలో పాల్గొన్న రోడ్డు రవాణా జిల్లా అధికారి సాయికృష్ణ

యాదగిరిగుట్ట, జనవరి 28 : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని రోడ్డు రవాణా జిల్లా అధికారి సాయికృష్ణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో కార్మికులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించి భక్తులకు ఆటంకం కలుగకుండా చూడాలని సూచించారు. తప్పుదారుల్లో వాహనాలు నడపడం, అధిక వేగం, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అనంతరం ఆటో కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు ఇమ్రాన్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి, యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ, పట్టణ సీఐ రమేశ్, ఎస్ఐ రాజు పాల్గొన్నారు.

స్థానిక రిజర్వేషన్లలో రాజకీయ జోక్యం నివారించండి

● కలెక్టర్ హనుమంతరావుకు దళిత సంఘాల వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న దళిత సంఘాల నాయకులు

భువనగిరి కలెక్టరేట్/ యాదగిరిగుట్ట, జనవరి 28 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పాటించాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతరావుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. అప్పుడే అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుక దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ రేపాక స్వామి పాల్గొన్నారు.

జ్యువెలరీ బాధితులకు నాయకుల మద్దతు

రిలే దీక్షకు మద్దతు పలికిన బీజేపీ, సీపీఐ నాయకులు

యాదగిరిగుట్ట, జనవరి 28 : జై భవాని జ్యువెలరీ షాపు యజమాని జితేందర్ సింగ్ రాథోడ్ చేతిలో మోసపోయిన బాధితులు చేపట్టిన రిలే దీక్షకు బీజేపీ, సీపీఐ నాయకులు మంగళవారం మద్దతు పలికారు. షాపు వద్ద బాధితులు చేపట్టిన దీక్షలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పాల్గొని మాట్లాడారు. నిందితుడు జితేదందర్‌సింగ్‌ను పట్టుకుని బాధితులకు న్యాయం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారని అన్నారు. కానీ.. కొంత మంది అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇతర రాష్ట్రాల నుంచి గుట్టకు వచ్చి వ్యాపారం పేరిట స్థానిక ప్రజలను ముంచుతున్నారని ఆరోపించారు. జితేందర్ సింగ్ రాథోడ్ చేతిలో సుమారు 200 మందికి పైగా బాధితులు నష్టపోయారని తెలిపారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అప్పటి వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

● ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాజు

మహాసభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 28 : పట్టణంలో ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి లావుడియా రాజు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అధ్యయనం, పోరాటం, ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970లో ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగ సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోనే అగ్రగామి విద్యార్థి సంఘంగా నిలిచిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా రంగంలో మతోన్మాద భావాలు చొప్పిస్తూ విశ్వవిద్యాలయాల్లో అభ్యుదయ భావజాలంపై దాడులు పెంచుతుందని విమర్శించారు. శాస్త్రీయ దృక్పథాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పురాణాలు వల్లిస్తుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు విద్య అందని ద్రాక్షగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మహాసభలకు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు మధు, దుబ్బాక జగన్, జిల్లా కమిటీ సభ్యులు తీగుల శ్రీనివాస్, శివాని, శుభ, పావని పాల్గొన్నారు.

'లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామి

ఆత్మకూరు(ఎం), జనవరి 28 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబవరి 7న హైదరాబాద్‌లో జరుగనున్న లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మండలంలోని టి.రేపాకలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం ప్రకటించాలని కోరుతూ నిర్వహిస్తున్న లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శన, బహిరంగ సభకు మాదిగలతోపాటు మద్దతు తెలుపుతున్న సామాజిక వర్గాల వారు తరలి రావాలని కోరారు. లింగస్వామి, రామచందర్, కనకయ్య, మత్స్యగిరి, యాకూబ్, నర్సయ్య, లక్ష్మి, అబ్బమ్మ, భూలక్ష్మి పాల్గొన్నారు.

ఈ నెల 30న కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

ఆలేరు టౌన్, జనవరి 28 : వలిగొండ మండలం (ఎం) తుర్కపల్లి గ్రామంలో ఈ నెల 30న జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ పూల నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జట్టులో పాల్గొనే క్రీడాకారులు 85 కిలోలలోపు బరువు ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 4నుంచి 7వరకు ఆదిలాబాద్ జిల్లాలోని డైట్ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 9912765695లో సంప్రదించాలని సూచించారు.

చౌటుప్పల్ : మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో ధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

ఆత్మకూరు(ఎం) : ధర్నాకు వెళ్తున్న మహిళా నాయకులు

రైతు మహా ధర్నాకు తరలిన రైతులు

యాదగిరిగుట్ట, జనవరి 28 : బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో మంగళవారం చేపట్టిన రైతు మహాధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. యాదగిరిగుట్టకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. మండలం నుంచి వెళ్లిన వాహనాలను పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి 200 మంది నాయకులు ధర్నాలో పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాపట్ల నరహరి, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, నాయకులు ఆవుల సాయి, గడ్డం చంద్రం, కోన్యాల నర్సింహారెడ్డి, రమేశ్ ఉన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రైతు మహాధర్నాకు వెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేశ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, వీరేశం, మల్లేశం, మహేశ్, కార్యకర్తలు వెళ్లారు.

భువనగిరి అర్బన్ : రైతు మహా ధర్నాకు తరలిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, అజీముద్దీన్ ఉన్నారు.

ఆలేరు రూరల్ : మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు భారీగా తరలివెళ్లారు. వారిలో గంగాధరి సుధీర్‌కుమార్, జనగాం వెంకటపాపిరెడ్డి, కోరుకొప్పుల కిష్టయ్య, రైతులు ఉన్నారు.

రాజాపేట : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు వెళ్లారు. వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, నాయకులు చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, చామకూర గోపాల్‌గౌడ్, గుంటి కృష్ణ, రామిండ్ల నరేందర్, సందిల భాస్కర్‌గౌడ్, మర్ల నాగరాజు, ఎర్రగోకుల జశ్వంత్, వీరేశం, ఉపేందర్, వెంకటేశం రాజు, రాములునాయక్, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మహాధర్నాకు మండల కేంద్రం నుంచి అన్ని గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో వెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, ఇంద్రారెడ్డి, భిక్షపతి, వెంకన్న, దశరథ, అంజిరెడ్డి, ధనలక్ష్మి, అరుణ ఉన్నారు.

తుర్కపల్లి : మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. వారిలో పార్టీ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మాజీ ఎంపీటీసీ కర్ణాకర్, రాజయ్య, బద్దునాయక్, భాస్కర్‌నాయక్, శ్రీకాంత్, మల్లప్ప, ఐలేశ్, రాజేశ్‌నాయక్ ఉన్నారు.

మోటకొండూర్ : రైతు మహాధర్నాకు వెళ్లిన వాహనాలను పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య బీఆర్ఎస్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, నాయకులు అనంతుల జంగారెడ్డి, బురాన్, బొట్ల నర్సింహ, జివిలికపల్లి వెంకటేశ్, కృష్ణ, పద్మారెడ్డి, సిద్ధులు, శ్రీధర్‌రెడ్డి, మహమూద్, ప్రశాంత్, పరశురాములు, బాలకృష్ణ, సిద్ధు ఉన్నారు.

భూదాన్ పోచంపల్లి : రైతు మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, లక్ష్మణ్, మల్లారెడ్డి, కుమార్, రాంరెడ్డి, విశ్వనాథం, శ్రీకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మహా ధర్నాకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్రి నర్సింహ, నాయకులు సత్తిరెడ్డి, భిక్షం, ధన్వంత్‌రెడ్డి, పెంటయ్య, భిక్షపతి, రమేశ్, బీరప్ప, రాజు, గిరిబాబు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : రైతు మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, నాయకులు మొరిగాడి వెంకటేశ్, కొలుపుల హరినాథ్, పత్తి వెంకటేశ్, బేతి రాములు, ఆడేపు బాలస్వామి, జల్లి నర్సింహులు, మురళి, రమణారెడ్డి, శ్రీనివాస్, ఫయాజ్, రామకృష్ణ, సంపత్, మధు, బాలరాజు, గోరేమియా తరలివెళ్లారు.

మోత్కూరు : మహా ధర్నాకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, నాయకులు కొణతం యాకూబ్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, శ్రీను, మల్లేశ్, పిచ్చయ్య, అనిల్, సోంమల్లు, నర్సయ్య, పద్మారెడ్డి, విష్ణు, మత్స్యగిరి వెళ్లారు.

రామన్నపేట : రైతు ధర్నాకు మండలం నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పెద్దకాపర్తిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి కేటీఆర్‌కు స్వాగతం పలికారు. అనంతరం నల్లగొండలో రైతు మహాధర్నాకు వెళ్లారు.

రామన్నపేట : పెద్దకాపర్తిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

సంస్థాన్ నారాయణపురం : రైతు మహా ధర్నాకు వెళ్తున్న నాయకులు, రైతులు

ఆలేరు టౌన్ : మహాధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

భూదాన్ పోచంపల్లి : నల్లగొండకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఆలేరు రూరల్ : రైతు మహా ధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

మోటకొండూర్ : మహాధర్నాకు బయల్దేరుతున్న నాయకులు, రైతులు

తుర్కపల్లి : రైతు మహాధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు, రైతులు

యాదగిరిగుట్ట : జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

మోత్కూరు : రైతు మహాధర్నాకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

భువనగిరి కలెక్టరేట్ : నల్లగొండలో రైతు ధర్నాలో పాల్గొన్న నాయకులు

బీబీనగర్ : ధర్నాకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఆత్మకూర్ (ఎం) : రైతు మహాధర్నాకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : రైతు ధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

జగదీశ్ (ఫైల్)

ఆలేరు టౌన్, జనవరి 28 : ఆలేరు రైల్వే స్టేషన్‌లో సోమవారం రాత్రి రైలు ఢీకొని ఉపాధి హామీ ఉద్యోగి కోరాటి జగదీశ్ (41) సోమవారం రాత్రి దుర్మరణం చెందారు. భువనగిరి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన జగదీశ్ జనగామ జిల్లా బచ్చన్నపేటలో ఉపాధి హామీ పథకంలో ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా పనిస్తున్నారు. ఇంటి నుంచి బచ్చన్నపేటకు వెళ్లే క్రమంలో సికింద్రాబాద్ నుంచి ఆలేరు వరకు రైలులో, అక్కడి నుంచి బచ్చన్నపేటకు బైక్‌పై వచ్చిపోతుంటాడు. సోమవారం విధులు ముగించుకొని రాత్రి 7గంటల సమయంలో ఆలేరు రైల్వేస్టేషన్ రెండో ప్లాట్‌ఫాంపై రైలు దిగి ఒకటో ప్లాట్‌ఫాం వైపు వెళ్తున్న క్రమంలో సికింద్రాబాద్ నుంచి వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. దాంతో జగదీశ్ శరీరం ముక్కలు ముక్కలై చెల్లాచెదురుగా పడిపోయింది. మంగళవారం ఉదయం భువనగిరి రైల్వే పోలీసులు సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని భువనగిరి రైల్వే స్టేషన్ ఇన్‌చార్జి కృష్ణారావు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం

కరాటే గ్రేడింగ్ బెల్టులు పొందిన విద్యార్థులు

మోత్కూరు, జనవరి 28 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ ఆధ్వర్యంలో గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి మార్షల్ ఆర్ట్‌లో శిక్షణ ఇప్పించాలని స ఊచించారు. విద్యార్థులు ఎన్.సాక్షి, ఎం.అద్వైత, కె.శివకృష్ణ బ్రౌన్ బెల్టులు, పి.సంజయ్, పర్పుల్, ఆర్ జయశ్రీ బ్లూ, ఎన్ సోనాక్షి, ఎం.ప్రీతిక గ్రీన్ బెల్ట్ సాధించారు. బి.శ్రీరామాచారి, బి.శ్రీలత, ఎ.అంజిత, సిరివెన్నెల, కె,శ్రేయాన్స్, ఎం.హర్షవర్ధన్ ఆరెంజ్ బెల్ట్‌లు, పి.అభిశ్రీ, సీహెచ్ అక్షయ్, డి.అనుశ్రీ, డి.తనుశ్రీ, పి.లేక్షశ్రీ, బి.మధుశ్రీ, శ్రీహర్షిణి, కె.అపూర్వ ఎల్లో బెల్ట్‌లు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని వినతి

ఇన్‌చార్జి తాసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 28 : పట్టణంలోని 13వ వార్డులో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో స్థలాలు కోల్పోయిన తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని బాధితులు కోరారు. ఈ మేరకు ఇన్‌చార్జి తాసీల్దార్ నాగేశ్వర్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 13వ వార్డు ఇన్‌చార్జి చింతకింది కిరణ్, బాధితులు గునిగంటి బాలమ్మ, బొడిగె లత, బైరు జయమ్మ, జంగయ్య, లింగం పాల్గొన్నారు.

వెంకటాపురంలో పశు వైద్య శిబిరం

పశువులకు గర్భకోశ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల పశు వైద్యాధికారి

వలిగొండ, జనవరి 28 : మండలంలోని వెంకటాపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో పశువులకు మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు వేశారు. పశువుల కృత్రిమ గర్భధారణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది రేఖ, మహేశ్, మల్లేశ్, ఉపేందర్, వెంకటరమణ, భిక్షం, సురేందర్, స్వామి, రైతులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లలపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ బూతు పురాణం

గతంలో ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న వడాయిగూడెం గ్రామస్తులు (ఫైల్)

భువనగిరి కలెక్టరేట్, జనవరి 28 : ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థుల పట్ల ఆర్టీసీ బస్సు డ్రైవర్ అమానుషంగా ప్రవర్తించాడు. మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థులు పట్టణ పరిధిలోని రాయగిరి జిల్లా పరిషత్ పాఠశాలకు ఆర్టీసీ బస్సులో వెళ్తుంటారు. అయితే.. రోజూ ఉదయం, సాయంత్రం వడాయిగూడెం గ్రామ స్టేజీ వద్ద బస్సులు ఆపేందుకు డ్రైవర్, సిబ్బంది శ్రద్ధ చూపడం లేదు. స్టేజీ వద్ద బస్సు ఆపకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై పలు మార్లు గ్రామస్తులు ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా మార్పు రాలేదు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం రాయగిరి పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేందుకు పలువురు విద్యార్థులు యాదగిరిగుట్ట డిపోకు చెందిన 0044 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సు వడాయిగూడెం గ్రామ స్టేజీ వద్దకు రాగానే ఆపాలని విద్యార్థులు కోరగా.. డ్రైవర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బూతు పురాణం అందుకున్నాడు. దీంతో స్టేజీ వద్ద దిగిన విద్యార్థులు రోదిస్తూ ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు, గ్రామస్తులకు వివరించారు.

'31న సన్నాహక సమావేశానికి తరలి రావాలి'

వలిగొండ, జనవరి 28 : భువనగిరిలో జనవరి 31న నిర్వహించే ఎస్సీ వర్గీకరణ సన్నాహక సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు.. వేల గొంతుల ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని జనవరి 7న సూర్యాపేట నుంచి బయల్దేరిన కళాకారుల బృందం మంగళవారం మండలంలోని ప్రొద్దటూర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, మీసాల గణేశ్, కాటసాని శంకర్, ఎర్ర సూర్యం, పిట్టల శ్రీను, రఘు, వెంకటేశం, మనోహర్ పాల్గొన్నారు.

ప్రొద్దటూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు